RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 349 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శనివారం, డిసెంబర్ 13, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :349 Rangareddy Editor: Ganji Venkatesh Saturday, December 13, 2025 Pages:8 Price: 3/-

## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

- సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం
- అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య

న్యూఢిల్లీ,డిసెంబర్12(పద్మక్రాంతి ):



ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు.




## నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

- ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు
- పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి

4 లో

## పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది

పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో

4 లో



## 15న సిఎం రేవంత్ చేతుల మీదుగా బాలు విగ్రహావిష్కరణ

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముహూర్తం కుదరింది. ఈనెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలు విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొని బాలు

4 లో

## తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా
- బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా

4 లో

## కేశవరావు , పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా

- ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):





కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ

4 లో

## సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు



ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్కుల ధ్వంసంపై విచారణ

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది.

4 లో



## కాంగ్రెస్ హామీలే తప్ప అమలు లేదు

- పాతబస్తీ జనంబాటలో కవిత విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం

4 లో

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

- మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమచారం

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ



4 లో

## దేశంలో రెండుదశల్లో జన కుల గణన

- రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం
- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,డిసెంబర్12(పద్మక్రాంతి ):

చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు



4 లో



## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం

జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసా-య ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి

4 లో

2 EDITORIAL
శనివారం, డిసెంబర్ 13, 2025
RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం !

తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలిసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవురు గెలిచినా గ్రామ అభివృద్ధిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో య-ంవతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసా-యోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసా-య రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

## పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

- కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?

న్యూఢిల్లీ,డిసెంబర్12(పద్మక్రాంతి ):



ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్ల ముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది. సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

## కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు**



ముంబై,డిసెంబర్12(పద్మక్రాంతి ):

కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడు-సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.

పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత




- ఉత్తరాది నుంచి శీతలగాల తాకిడి
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రవ-ంత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## కొనసాగుతున్న కర్నాటకం

- వవేఎక్కుతున్న విందు రాజకీయం
- ఎమ్మెల్యేలతో డికె డిన్నర్ మీటింగ్



బెంగళూరు,డిసెంబర్12(పద్మక్రాంతి ):

కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరుకుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్దరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్క-రణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తోన్న తరుణంలో ఈ బల ప్రదర్శనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

- పార్లమెంట్‌లో డిమాండ్ వినిపించిన ఎంపిలకు కృతజ్ఞతలు

కర్నూలు,డిసెంబర్12(పద్మక్రాంతి ):

వాల్మీకి సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో గట్టిగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేత బలరాం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవిస్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అప్పటి పాలకుల నిర్ణయాలతో సమాజాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరించారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఇదే తీరులో అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళానికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమాజాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ అమలులోకి వస్తే వేలాది వాల్మీకి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగాల్లో బంగారు అవకాశాలు లభిస్తాయని, వారి భవిష్యత్తు వెలిగిపోతుందని బలరాం నమ్మకం వ్యక్తం చేశారు. వాల్మీకుల హక్కుల సాధన కోసం అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఆందోళనలను మరింత జోరుగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి

- సుమోటోగా విచారణకు సిద్ధం

న్యూఢిల్లీ,డిసెంబర్12(పద్మక్రాంతి ):




విమానాల రద్దుతో దేశీయ విమాన రంగంలో కలకలం రేపిన ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. మార్కెట్‌లో న్యాయబద్ధమైన పోటీకి సంబంధించి ఇండిగో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించిందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ప్రాథమిక పరిశీలన ప్రారంభించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇండిగో విషయంలో సీసీఐ సుమోటోగా దృష్టి సారించింది. మార్కెట్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్స్‌గా ఉన్న ఇండిగో తన స్థాయిని దుర్వినియోగ పరిచిందా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అయితే, ఈ అంశంలో ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు దాఖలు కాలేదు. స్థూలంగా మార్కెట్‌లో ఇండిగోకు ఉన్న ఆధిపత్యంతో పాటు వివిధ మార్గాల్లో సంస్థ స్థితిని కూడా పరిశీలిస్తున్నామని అధికారి ఒకరు తెలిపారు. అధిక ధరలు, ఇతరులకు మార్కెట్‌లో స్థానం దక్కకుండా చేయడం వంటి ఉల్లంఘనలు జరిగాయో లేదో తేల్చేందుకు రంగంలోకి దిగారు. మార్కెట్‌లో ఆధిపత్య సంస్థగా ఉండటంలో తప్పు లేదని, ఈ స్థానాన్ని దుర్వినియోగ పరిస్తేనే తప్పు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం, సీసీఐ తొలుత ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశీలన నిర్వహిస్తుంది. ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమికంగా తేలితే పూర్తి స్థాయి దర్యాప్తు మొదలవుతుంది. ఇప్పటికే ఇండిగోపై డీజీసీఏ దృష్టి పెట్టింది.్గ ÷÷-లట్‌ల రద్దుకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. పైలట్ డ్యూటీ, విశ్రాంతికి సంబంధించిన కొత్త నిబంధనలకు అనుగుణంగా ఎ÷-లానింగ్ లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రధాన కారణం ఇదే అయి ఉండొచ్చన్న అంచనాకు అధికార వర్గాలు వచ్చాయి. ఇక డీజీసీఏ ఇప్పటికే ఇండిగో ప్రధాన కార్యాలయంలో కార్యకలాపాల పర్యవేక్షణకు ఇద్దరు ప్యానల్ సభ్యులను పంపించింది.్గ ÷÷-లట్ ఆపరేషన్స్, చెల్లింపులు, ప్యాసెంజర్‌లకు సహాయం అందించడం తదితర అంశాలను పర్యవేక్షిస్తోంది. ఇక ఇండిగో వ్యవహారాలను పర్యవేక్షించేందుకు డిప్యుటేషన్‌పై వెళ్లిన నలుగురు ఫ్లైట్ ఆపరేషన్ ఇన్‌స్పెక్టర్‌లపై కూడా వేటు పడింది. దీంతో పాటు సంస్థలోని సిబ్బంది నిర్వహణ, విధుల కేటాయింపు, డ్యూటీలకు సంబంధించిన కొత్త నిబంధనల కోసం సంస్థ ఏమేరకు సంసిద్ధంగా ఉందో తేల్చేందుకు నలుగురు సభ్యులతో ఓ కమిటీని కూడా ఏర్పాటయ్యింది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

మొదటి పేజీ తరువాయి ..

అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

మొదటి పేజీ తరువాయి ..

వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

మొదటి పేజీ తరువాయి ..

మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

మొదటి పేజీ తరువాయి ..

వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

మొదటి పేజీ తరువాయి ..

దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించ నుంది.

మొదటి పేజీ తరువాయి ..

## సీఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు.ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## 15న సీఎం రేవంత్ చేతుల మీదుగా బాలు విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ డా.మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు బాలు నివాళిగా పాడుతా తీయగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. వేడుకలో హాజరు కావాలనుకునే సంగీత ప్రియులు, కళాప్రియులకు ఎంట్రీ పాసుల కోసం ఈనెల 14న సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## కేశవరావు , పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా

పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.

## కాంగ్రెస్ హామీలే తప్ప అమలు లేదు

దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు. పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బ్జడెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎ?సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్‌పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చినా బస్తీల్లో కనీస మౌలిక సదూపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు శైలజా గౌడ్, రాధాకృష్ణ, ఆశిశ్ దూబె, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

మొదటి పేజీ తరువాయి ..

సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ంఎ టూల్స్?జ్గీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# జిహెచ్ఎంసి విస్తరణ ఆశాస్త్రీయంగా ఉంది

- జిహెచ్ఎంసి విస్తరణను వ్యతిరేకిస్తున్న నగర శివారు ప్రాంత నేతలు
- డివిజన్ల విభజనను పున: సమీక్షించండి
- డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి, డిసెంబర్ 12, పద్మక్రాంతి:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణపై విడుదలైన డ్రాఫ్ట్ గెజిట్‌కు నగర శివారు ప్రాంతాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని 598 వార్డులను కేవలం 53 డివిజన్లుగా కుదించే ప్రతిపాదనపై స్థానిక ప్రజా ప్రతినిధులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణ ప్రక్రియలో భాగంగా జరిగిన తాజా వార్డుల పునర్విభజన స్థానిక ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా, పూర్తిగా అశాస్త్రీయమని అభ్యంతరం తెలియజేస్తూ వార్డుల పునర్విభజనను న్యాయంగా, పారదర్శకంగా, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా మళ్ళీ సమీక్షించవలసిందిగా పీర్జాదిగూడ సర్కిల్‌లో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి డిప్యూటీ కమీషనర్







త్రిశేశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధి ఇవి పరిపాలనా వికేంద్రీకరణతోనే సాధ్యమయ్యాయి. కేసీఆర్ ప్రభుత్వం చేసిన కొత్త జిల్లాలు, రేవెన్యూ విభాగాలు, మున్సిపాలిటీలు వంటి సంస్కరణలు నగర గ్రోత్‌ను మరింత వేగవంతం చేశాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు కాదు%ొ% అధికార కేంద్రీకరణ దిశగా తీసుకెళ్తోంది. జిహెచ్ఎంసిని 300 వార్డులతో భారీ కార్పొరేషన్‌గా విస్తరించడం వల్ల పౌర సేవలు సకాలంలో చేరడంలో తీవ్ర ఇబ్బందులు వస్తాయి. స్థానిక ప్రతినిధ్యం తగ్గిపోతుంది, అభివృద్ధి పనులు నెమ్మదిస్తాయి, రాబోయే దశాబ్దంలో జనాభా పెరుగుదల నిర్వహణ కష్టతరం అవుతుంది. మౌలిక సదుపాయాల ప్రణాళికలు కూడా దెబ్బతింటాయి. మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను 1. హైదరాబాద్ ఈస్ట్, 2. హైదరాబాద్ వెస్ట్, 3. హైదరాబాద్ నార్త్, 4. హైదరాబాద్ సెంట్రల్/సౌత్ నాలుగు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజించాలని డిమాండ్ చేశారు. ప్రజా అవసరాలు, భవిష్యత్ అభివృద్ధి, నగర విస్తరణ ఆధారంగా జిహెచ్ఎంసిని రీడిజైన్ చేయాలని, డ్రాఫ్ట్ గెజిట్‌ను వెంటనే పునఃపరిశీలించాలని జక్క వెంకట్ రెడ్డి తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధికి తోడ్పడండి..






- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి చేస్తా..
- ఆలోచించండి..ప్రజాసేవ చేసే తనకు ఓటెయ్యండి
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చేగూరి భాగ్యవతి మల్లేశం

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 12 (పద్మక్రాంతి) :**

తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని టేకుల సోమారం సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేగూరి భాగ్యవతి మల్లేశం తెలిపారు. శుక్రవారం వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తనకు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా చేగూరి భాగ్యవతి మల్లేశం మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను గ్రామంలో అమలు చేస్తానని, పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. గ్రామం అభివృద్ధి లో మరింత ముందుకు సాగాలంటే తనకు సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం చేసే కార్యక్రమాల పై ముందస్తుగా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తున్నానని, గతంలో సొంత నిధులతో కమ్యూనిటీ హాల్, మహిళలకు ఉచిత టైలరింగ్ %ఆ% మగ్గం వర్క్ శిక్షణ నిరుద్యోగ యువతీ, యువకులకు అవకాశాలు కల్పించామని తెలిపారు. అవకాశం ఇవ్వండి అభివృద్ధి కి తోడ్పడండి, ఆలోచించండి ప్రజాసేవ చేసే తనకు టేకుల సోమారం ఓటర్లు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో చేగూరి భాగ్యవతి మల్లేశం అభిమానులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలి అభ్యర్థులను గెలిపించండి.

- గ్రామాల అభివృద్ధికి సేవ చేయించుకోండి
- జిల్లా పద్మశాలి సంఘం నేతల విజ్ఞప్తి

**యాదాద్రి భువనగిరి, డిసెంబరు 12 (పద్మక్రాంతి) :**

జిల్లాలో సర్పంచులు, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న పద్మశాలి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పద్మశాలి సత్తా చాటాలని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం నాయకులు కోరారు. జిల్లాలోని సిరిపురం, వెల్లంకి గ్రామాలలో శుక్రవారం వారు పర్యటించి సిరిపురం సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బడుగు అనిత, వెల్లంకి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఇడెం రాధ శ్రీనివాస్ పద్మశాలికి యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం తరపున ప్రచారం నిర్వహించారు. ఇల్లు ఇల్లు తిరుగుతూ పద్మశాలి సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పద్మశాలి అభ్యర్థులు పోటీ చేస-్తున్న అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులను గెలిపించాలని అన్నారు. నియమ నిబద్ధత గల పద్మశాలి అభ్యర్థులు ప్రణాళిక ప్రకారం గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతారని, పారదర్శకంగా వ్యవహరించి నిజాయితీ పాలన అందించడంలో పద్మశాలీయులు మేటి అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తారని తప్పకుండా వెల్లంకి సర్పంచ్ అభ్యర్థి ఇడెం రాధ శ్రీనివాస్ ఉంగరం గుర్తుకు, సిరిపురం సర్పంచ్ అభ్యర్థి బడుగు అనిత ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లందాస్ ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, జిల్లా కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బింగి వైకుంఠం సభ్యులు రవ్వ పాండు, రామన్నపేట మండల పద్మశాలి నాయకులు, వెల్లంకి సిరిపురం గ్రామాల పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.









# నమ్మి ఓటేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోండి ...

- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడండి..
- నమ్ముకున్న వారికోసం నేనున్నాను..
- కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు.
- నీలం మధు ముదిరాజ్..

**పటాన్ చేరు, డిసెంబర్ 12,(పద్మక్రాంతి):**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అండగా నిలబడాలని నూతన సర్పంచ్ లు, వార్డ్ సభ్యులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సూచించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ



ఎన్ఎంఆర్ యువసేన అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన నల్లవల్లి నూతన సర్పంచ్ కోర్వి రాణి సురేష్ మరియు కానుకుంట వార్డ్ సభ్యులు శుక్రవారం నీలం మధును చిట్కుల్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గ్రామస్థులతో కలిసి శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా వారిని నీలం మధు ఘనంగా సన్మానించారు, గ్రామ ప్రజల ఆదరాభిమానాలు గెలుచుకుని సర్పంచ్ గా విజయం సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్త నుంచి నాయకులుగా ప్రస్థానం ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన ప్రతి ఒకరికి గుర్తింపు దక్కుతుందని భరోసా ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డ్ మెంబర్లు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లవల్లి వార్డ్ సభ్యులు నర్సింలు స్వరూప, కానుకుంట వార్డ్ సభ్యులు పోతురాజు నవీన్, ఎల్లబోయిన ప్రేమ్ దాస్, ఏళ్లబోయిన నాగరాజు, ఎర్రోల నరేష్ బాబు, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా

- నందివనపర్తి ప్రజల ఆశీర్వదించండి
- సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్



**యాచారం, డిసెంబర్ 12,(పద్మక్రాంతి):**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్ గ్రామ ప్రజలను ఆశీర్వదించి గెలిపించమని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని,త్రాగునీరు సమస్య పరిష్కారం, డ్రైనేజీ పరిశుభ్రత,నిరంతర కరెంట్ సరఫరా, చెత్త సేకరణలో క్రమబద్ధత,గ్రామంలో రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం,పంచాయతీ కార్యాలయంలో సర్టిఫికెట్లు ఆలస్యం లేకుండా సత్వరం అందించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయడం, పాలనలో 100%శాతం పారదర్శకత పాటించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని గ్రామాభివృద్ధే ఏకైక ధ్యేయంగా పనిచేస్తానని, నేను మీ సేవకు సిద్ధంగా ఉన్నా,నన్ను గెలిపించి సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వండి అని గ్రామ ప్రజల ను వేడుకున్నారు.

# నాగారంను రెండు డివిజన్లుగా విభజించాలి




**పద్మక్రాంతి, డిసెంబర్ 12, కీసర :**

నాగారం మున్సిపాలిటీని రెండు డివిజన్‌లుగా విభజించాలని కోరుతూ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గణపురం శ్యాంసుందర్ శర్మ మాట్లాడుతూ విభజన ప్రక్రియ ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నాగారాన్ని ఒకే డివిజన్‌గా చేయడం సరైంది కాదన్నారు. నాగారం మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా విభజించాలని కోరారు . రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మునిగంటి సురేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధవరం లక్ష్మి, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం బాలేష్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్ , మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, రామక్కపేట రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, ఏనుగు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని రామ్ రెడ్డి

**మాడుగుల, పద్మక్రాంతి (డిసెంబర్ 12)**



మాడుగుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రజిత దేవయ్య గౌడ్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాడుగుల మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ సూదిని రామ్ రెడ్డి అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ని భారీ మెజార్టీతో గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇస్తామని అన్నారు. మాడుగుల గ్రామానికి 150 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చమని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామని అన్నారు. ఉచిత విద్యుత్తు అందజేస్తున్నామని చెప్పారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రభుత్వం చేసిందని అన్నారు. మాడుగుల గ్రామానికి అండర్ డ్రైనేజీ కోసం పది కోట్ల రూపాయ లతో పనులు ప్రారంభించామని చెప్పారు. బస్టాండ్ కూడా నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. ప్రజలందరూ ఆలోచించి కత్తెర గుర్తు పైన ఓటు వేసి రజిత దేవయ్య గౌడ్ లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అభ్యుదయ ఫౌండేషన్ వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి, రేవంత్ రెడ్డి మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు జింకల భాస్కర్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీపీ జంగయ్య, రాములు, అంజయ్య, కిరణ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి మల్రెడ్డి

**మాడుగుల, పద్మక్రాంతి (డిసెంబర్ 12)**



మాడుగుల మండల పరిధిలోని కొత్త బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మల్రెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామానికి సర్పంచ్ గా చేసిన అనుభవం కూడా ఉంది నాకు అని అన్నారు. మాడుగుల వైస్ ఎంపీపీగా పనిచేసినట్లు తెలిపారు. యువకులు చదువుకున్న మేధావులు, ఉద్యోగస్తులు, మహిళలు ప్రజలు అందరూ ఆలోచన చేసి కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. నిస్వార్థంగా నిజాయితీగా పనిచేస్తానని హామీ ఇచ్చారు ప్రజలకు.

శుక్రవారం, డిసెంబర్ 12, 2025

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి వెంకటయ్య గౌడ్





మాడుగుల, పద్మక్రాంతి (డిసెంబర్ 12)

మాడుగుల మండల పరిధిలోని నల్లవారిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెంకటయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వార్డు సభ్యులను అందరిని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే నిధులనుండి, ఎంపీ నిధుల నుండి అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని తీర్చేదిద్దుతానని అన్నారు. యువకులు, విద్యావంతులు, మేధావులు, మహిళలు, ప్రజలు అందరూ ఆలోచన చేసి కత్తెర గుర్తుకు ఓటు వేసినాను గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఇప్పుడు ప్రజల మధ్య ఉండే వ్యక్తినని చెప్పారు. ప్రజలకు ఏ ఆపదొచ్చిన అండగా ఉంటానని భరోసనిచ్చారు. కాంగ్రెస్ పథకాలే మన గెలిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి షాన్ పాషా

మాడుగుల, పద్మక్రాంతి (డిసెంబర్ 12)



మాడుగుల మండల పరిధిలోని కాషా గూడెం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి షాన్ పాషా కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామములో ఇంటింటి ప్రచారం చేపట్టారు. నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు నాకు కత్తెర గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సైదులు, భాష , మదర్, నజీర్, రహీం, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు అంకితమవుతా... ఆదరించండి.

బిజెపి బలపర్చిన మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్.

మహేశ్వరం, డిసెంబర్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):



మహేశ్వరం గ్రామ పంచాయతీ బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో జోరు పెంచారు. ఈసారి ప్రజా సేవ చేసే అవకాశం ఇస్తే మహేశ్వరం గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుంచుతానని, తనకు కేటాయించిన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఇతర చోటికి తరలించకుండా బిజెపి భరోసా కల్పిస్తామన్నారు. మహేశ్వరంలో మెడికల్ కాలేజ్ భవనం కోసం కృషి చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకి 60 గజాల ఇంటి స్థలం కల్పించేందుకు కృషి, అన్ని కులాలకు ప్రత్యేక స్మశాన వాటికల ఏర్పాటు ప్రతి స్మశానవాటికలో కొత్త బోరు, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతామన్నారు. యువత కోసం ప్రతి మూడు నెలలకోసారి ఉచిత జాబ్ మేళా, ఉన్నతమైనటువంటి కంపెనీలలో కంపెనీలలో పనిచేస్తున్న యువతి యువకులకు పర్మినెంట్ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. గ్రామంలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతి కాలనీలో చెత్త సేకరణ చేపడతామని ఓటర్లకు వివరిస్తున్నారు. నీటి సమస్య లేకుండా చూస్తామని, ఇండ్లపై ఉన్న విద్యుత్ వైర్ల సమస్యకు బంచ్ కేబుల్ ఏర్పాటు చేస్తామన్నారు. తమ ప్యానల్ లో ఉన్న వార్డు అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.



## విక్రమ్ గౌడ్ ను అభినంధించిన బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు "గడ్డం."





పటాన్ చేరు డిసెంబర్ 12,(పద్మక్రాంతి):

నిన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నాయకులకు పటాన్‌చేరు బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీశైలం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నందిగామ గ్రామ సర్పంచ్‌గా విక్రమ్ గౌడ్ అత్యధిక మెజారిటీతో ఎన్నికై ప్రజల ఆశీస్సులను అందుకోవడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. అలాగే భానూర్ గ్రామంలో తొకల శాంతయ్య , కాసారం గ్రామంలో గోవర్ధన్ రెడ్డి, విజయం సాధించడం ద్వారా స్థానిక ప్రజల అభివృద్ధి పట్ల వారి నమ్మకం మరొక్కసారి రుజువైందని పేర్కొన్నారు.
ఇదే విధంగా ఉపసర్పంచ్ పదవులకు, వార్డు సభ్యులుగా గెలుపొందిన ప్రతి అభ్యర్థికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ ఓటుతో చూపిన మద్దతు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని గడ్డం శ్రీశైలం అన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి

- కట్ట జయమ్మ యాదయ్య

మాడుగుల, పద్మక్రాంతి (డిసెంబర్ 12)



మాడుగుల మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కట్ట జయమ్మ యాదయ్యలు నల్లచెరువు మాజీ సర్పంచ్ మాలతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామ ప్రజలకు భారీ ఎత్తున పాల్గొని ఎంపీత్రి ప్రచారం నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గత టీఆర్ఎస్ పాలనలో సర్పంచ్ గా ఉన్న కాలంలో గ్రామాన్ని అభివృద్ధి చేశానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క రూపాయి పని కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. గ్రామానికి బీటీ రోడ్డు, సిసి రోడ్లు, 50 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. గతంలో నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. డబ్బులకు, మద్యానికి అమ్ముడు పోకూడదని చెప్పారు. ఎనిమిది మంది వార్డు సభ్యులను గెలిపించాలని ప్రజలను కోరారు. భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాసిక మల్లయ్య, పెద్దిరెడ్డి, తిరుపతి రెడ్డి, రామాంజనేయులు, రంగేష్, పాలకూర శేఖర్ గౌడ్, దేవేందర్ గౌడ్, కృష్ణయ్య, రమేష్ వెంకటరెడ్డి, పరమేష్, లక్ష్మమ్మ, పద్మమ్మ, మల్లేష్ గౌడ్, వంశీ గౌడ్, జంగయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నంది వనపర్తి సమగ్ర అభివృద్ధికి కృషి

బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం

100 మందికి పైగా గ్రూప్-1, గ్రూప్ -2 ఆఫీసర్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



యాచారం, డిసెంబర్ 12,(పద్మక్రాంతి):

నంది వనపర్తి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గోరేటి వెంకటేశం అన్నారు.గ్రామంలో యువత పెడదారిన పడకుండా వారి భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యా, ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.
గ్రామం లో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. తన గ్రామంలో కనీసం100 మందికి పైగా గ్రూప్-1, గ్రూప్ -2 ఆఫీసర్లుగా తీర్చిదిద్దడం కోసం భగీరథ ప్రయత్నం చేస్తానని తెలిపారు.అందుకు మీ
అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి అధిక మెజారిటీతో గెలిపించగలరని ప్రజలను కోరారు.

## అభివృద్ధి చేస్తా ఆదరించండి

పడకల్ సర్పంచ్ అభ్యర్థి ప్రభావతి శ్రీశైలం యాదవ్...



పద్మక్రాంతి, డిసెంబర్ 12, ( కల్వకుర్తి ప్రతినిధి ):

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారం ఆఖరి రోజు కావడంతో గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థి ప్రభావతి శ్రీశైలం యాదవ్ ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద సభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులకు కృషి చేయడం తమ ముఖ్య లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి ప్రభావతి శ్రీశైలం యాదవ్ తెలిపారు. ప్రచార కార్యక్రమంలో గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఇంటింటికీ తిరుగుతూ, తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటూ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కచ్చితంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చాను అన్నారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని,గ్రామ సమస్యను పరిష్కరిస్తానని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇస్తున్నారు. మాటతీరు, ప్రజలతో మమేకమయ్యే తీరు యువతతో పాటు భారీ ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ఈసారి సర్పంచ్ ప్రభావతి శ్రీశైలం యాదవ్ ఎన్నికల్లో అధిక మెజార్టీతో ఎన్నికయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## నిరుపేదలకు వరం 'ఇందిరమ్మ ఇండ్లు'

బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూజ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్



మేడిపల్లి, డిసెంబర్ 12, పద్మక్రాంతి:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్‌లో పడిగెం బాలమ్మ , కార్వాన్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇందిరమ్మ ఇల్లు' భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కల్యాణ్ కుమార్ స్థానిక ప్రజలతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొమ్మక్ కల్యాణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం వలన ఎన్నో సంవత్సరాలుగా గృహావసరాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేదలకు సొంతింటి కలలు సహకారం చేస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాజీవ్‌నగర్ ఫేజ్%-%2 ప్రధాన కార్యదర్శి డమర నరేష్, అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఊరటి మహేష్, ప్రధాన కార్యదర్శి రహీం, అంబేద్కర్ నగర్ ఫేజ్%-%3 అధ్యక్షుడు సత్యం చారి, జాయింట్ సెక్రటరీ పి. రాహుల్, కోశాధికారి బొమ్మరాతి మురళి, భీమ్ మాడెం, ఎల్లయ్య, ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

- సర్పంచ్ అభ్యర్థి జెల్ల యాదయ్యగౌడ్

మాడుగుల, పద్మక్రాంతి (డిసెంబర్ 12)



మాడుగుల మండల పరిధిలోని పాత బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జెల్ల యాదయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, నారకట్ల వెంకటయ్య, ఇంద్రారెడ్డి, కట్ట యాదగిరి, లక్ష్మయ్య, ఆంజనేయులు, రమేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డనై మీముందుంటా..

- సమాజ సేవ కోసం నిరంతరం పని చేస్తా.
- సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి రాసుల కృష్ణయ్య.







మహేశ్వరం, డిసెంబర్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):

మండలంలోని సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి రాసుల కృష్ణయ్య ఇంటింటి ప్రచారంలో చాపకింద నీరులా దూసుకుపోతున్నారు. ఈసారి ప్రజా సేవ చేసే అవకాశం ఇస్తే సుభాన్ పూర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుంచుతానని, తనకు కేటాయించిన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజల ఆరోగ్యం రీత్యా ప్రతి 3 నెలలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామని, గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తానన్నారు.
ప్రజలకు రేషన్, పింఛన్ అందేలా కృషి చేస్తాను. ప్రజలకు బస్సు సౌకర్యం, గ్రామంలో అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఇల్లును ఇప్పిస్తాను. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు అవసరమున్న ప్రతిచోట వేయుస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలను రైతులకు నేరుగా అందే విధంగా చేస్తానన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఫుట్ బాల్ కు ఓటు వేసి గెలిపిస్తే.. మన గ్రామంలో గత 15 సంత్సరాల పాలుకులు చేసిన అభివృద్ధికంటే గొప్పగా మన గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ.





మహేశ్వరం, డిసెంబర్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):

మహేశ్వరం మండలానికి 2025 గ్రామ పంచాయతీకి రెండవ సాధారణ ఎన్నికలు 3వ దశలో ఈ నెల 17న జరగనున్న దృష్ట్యా శుక్రవారం మహేశ్వరం మండలంలోని టిఎస్ మోడల్ స్కూల్‌లో అన్ని గ్రామ పంచాయతీల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మరియు స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమంలో పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు వెళ్లి మెటీరియల్ తీసుకొని ప్రతి మెటీరియల్ను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ కు చేరుకున్నాక పోలింగ్ సెట్ అప్ ఏర్పాటు చేసుకొని తెల్లారి జరగబోయే పోలింగ్ కు సంసిద్ధులై ఉండాలని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా మసులుకోవాలని తెలిపారు. పోలింగ్ అనంతరం అధికారుల అందించాల్సిన పత్రాల గురించి క్షుణ్ణంగా వివరించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఎలక్షన్ కమిషన్ సూచించిన ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని చెప్పారు. ఈ శిక్షణకు జిల్లా సీఈవో కృష్ణా రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ సురేష్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ అండ్ మహేశ్వరం ఎంపీడీఓ శైలజ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై బాబు ఏరియల్ సర్వే

- అధికారులో పనుల ప్రగతిపై ఆరా

విశాఖపట్టణం,డిసెంబర్12(పద్మక్రాంతి ):

ఉత్తరాంధ్రలో నిర్మితమవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం హెలికాప్టర్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాల్ని ఆయన పరిశీలించారు. అలాగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో జరుగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో మాట్లాడి ఆరా తీశారు. ఇక భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ - విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టులపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు.

శుక్రవారం, డిసెంబర్ 12, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## మరోమారు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు

- 18,19 తేదల్లో పర్యటన ఖరారు

అమరావతి,డిసెంబర్12(పద్మక్రాంతి ):



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. డిసెంబర్ 18,19 తేదీల్లో ఆయన న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు వెలగపూడి సచివాలయంలోని హెలిప్యాడ్ నుండి విజయవాడ ఎయిర్‌పోర్టుకు ఆయన చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఎయిర్‌పోర్టు నుండి ఢిల్లీకి సీఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు. ఆ రోజు రాత్రి 7.45 గంటలకు ఆయన ఢిల్లికి చేరుకుంటారు. అనంతరం 8.30 గంటలకు వన్ జనపథ్‌కు చేరుకుంటారు. ఆ రాత్రి అక్కడే ఆయన బస చేయనున్నారు.

19వ తేదీ సాయంత్రం 6.40 గంటలకు ఢిల్లీ నుండి తిరిగి విజయవాడకు సీఎం చంద్రబాబు పయనం కానున్నారు. 18వ తేదీ రాత్రి.. కేంద్రంలోని పలువురు కీలక నేతలతోపాటు.. ఉన్నత స్థాయి అధికారులను సీఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మరునాడు సాయంత్రం వరకు సీఎం చంద్రబాబు ఢిల్లీలోనే ఉండనున్నారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం కానున్నట్లు సమాచారం. ఏపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రానికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులతోపాటు ఆమోదం తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 18వ తేదీ రాత్రి కేంద్రంలోని పలువురు అత్యున్నత స్థాయి నేతలతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారని తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు సీఎం చంద్రబాబు నాయుడు న్యూఢిల్లీ చేరుకోనున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకొంది.

## కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు

- తొలి విడతలో 8వేలమందికి అవకాశం
- కాగ్నిజెంట్ సిఇవో రవికుమార్ వెల్లడి

విశాఖపట్నం,డిసెంబర్12(పద్మక్రాంతి ):

విశాఖపట్నం రావడం తన సొంతింటికి వచ్చినట్లుగా ఉందని కాగ్నిజెంట్ సంస్థ సీఈవో రవికుమార్ వెల్లడించారు. విశాఖపట్నం నగరం భవిష్యత్తులో ఎ.ఐ హబ్‌గా మారుతుందన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలోని కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. ముందుగా 8 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఒప్పందం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. తాము జీసీసీ సెంటర్ సైతం ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్, సత్వా సంస్థతోపాటు మరో ఏడు ఐటీ సంస్థలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తోపాటు కాగ్నిజెంట్ సంస్థ ప్రతినిధులు కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందన్నారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారామన్నారు.

## పర్సనల్ రైట్స్ కాపాడండి

- ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ,డిసెంబర్12(పద్మక్రాంతి ):



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పర్సనల్ రైట్స్ కాపాడుకోవడానికి న్యాయస్థానంలో పవన్ తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపింది హైకోర్టు. ఈ సందర్భంగా సోషల్ మీడియా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘించే విధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ప్రచారం జరుగుతోందని పిటిషన్‌లో పేర్కొనడంతో, ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. వ్యక్తిత్వ హక్కులను కాపాడటం అత్యంత అవసరం, హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సోషల్ మీడియా అకౌంట్లపై వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని ఆయా కంపెనీలకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే, పవన్ తరపు న్యాయవాది రెండు రోజుల్లోగా ఈ ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలు, లింక్‌లు, స్క్రీన్‌షాట్లు తదితర సమాచారాన్ని సోషల్ మీడియా సంస్థలకు అందజేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వివరాలు అందిన వెంటనే ఆ కంపెనీలు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 22కి వాయిదా వేసింది

## వెలగిండ పూర్తి కాకుండానే జాతికి అంకితం

ఒంగోలు,డిసెంబర్12(పద్మక్రాంతి ):

జగన్ వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే నాటికి ఇంకా రూ.4వేల కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే, పూర్తి చేసినట్టు జాతికి అంకితం చేసి దగా, మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని అన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా.. జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ లైనింగ్ పనులను రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. టన్నెల్‌లో 18 కి.మీ ప్రయాణించి క్లిష్టమైన లైనింగ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు.'వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన తప్పిదాలు, దగా, మోసం, జిల్లా రైతులకు తెలియాలనే.. రైతులతో కలసి సమీక్ష నిర్వహించాం.

## ఆదరించండి.. మరోసారి గ్రామాభివృద్ధికి తోడ్పడుతా.

- సమస్యలు తక్షణమే పరిష్కరిస్తా.
- సుభాన్ పూర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గుత్తి పాండు.

మహేశ్వరం, డిసెంబర్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):





మండలంలోని సుభాన్ పూర్ గ్రామ పంచాయతీ నుంచి బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన గుత్తి పాండు ప్రత్యర్థుల కన్నా ప్రచారంలో దూసుకుపోతున్నారు. సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ గా తనను గెలిపించి, తన కు కేటాయించిన కత్తెర గుర్తు'కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

తనను సర్పంచ్ గా గెలిపిస్తే మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, గ్రామ పెద్దల సహాయ సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. గత ఏళ్ల నుంచి రాజకీయంగా నిశ్వార్థంగా, క్రమ శిక్షణతో పని చేస్తూ ప్రజా సేవే మార్గంగా సామాజిక దృక్పథంతో ముందుకుసాగుతూ ప్రచారం కొనసాగించారు. గత సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి గుత్తి పద్మ తన భార్యను గెలిపించినప్పటికీ ప్రజలకు నిస్వార్థమైన సేవ చేశానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమం చేపట్టామన్నారు. రైతులకు నిరంతరం విద్యుత్, కేసీఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, మిషన్ భగీరథ ఇంటింటికి నీరు, చెరువులు, కాల్వల పునరుద్ధరణ చేపట్టామని చెప్పారు. ప్రజలకు మరోసారి సేవ చేయాలనే ఉద్దేశంతో పోటీ చేస్తున్నానన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేశానన్నారు. తెలంగాణ కోసం ఎన్నో సంవత్సరాల పోరాటాలు చేసి అమరులయ్యారని, అమరవీరుల స్వప్నం నెరవేరేలా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా మాట తప్పకుండా రాష్ట్రాన్నిచ్చి అందరి కళలు సాకారమయ్యాయన్నారు. గిరిజనుల అనేక సంవత్సరాల కోరిక మేరకు గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. గ్రామంలోని అన్ని వాడల్లో ప్రజల మద్దతుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తనకు కత్తెర గుర్తు, మా ప్యానెల్ లో ఉన్న వార్డు అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

## సాయి ఈశ్వరచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.





- ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్.
- తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సాయి ఈశ్వరాచారి సంతాప సభ.
- హాజరైన పలువురు బీసీ సంఘం నేతలు.

హైదరాబాద్, డిసెంబర్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అన్యాయం జరుగుతుందని భావించి మనస్థాపానికి గురై ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండి ఆదుకోవాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి, సంఘం కోశాధికారి గొట్టిముక్కల చంద్రశేఖర చారి ఆధ్వర్యంలో నగరంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సాయి ఈశ్వర చారి సంతాప సభ, సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ తో పాటు, బీసీ కమిషన్ సభ్యులు కవి రచయిత జూలూరు గౌరీశంకర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ చారి, దుర్గయ్య గౌడ్ విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.... బీసీల కోసం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశ్వకర్మలు ముద్దుబిడ్డలు ఆత్మ బలిదానాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆత్మ బలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల కోసం ఒక బీసీ బిడ్డ మరణిస్తే ఆత్మబలిదానం చేసుకుంటే సంబంధిత బీసీ మంత్రులు బీసీ ఎమ్మెల్యేలు పరామర్శించిన పాపాన పోలేదని ఆయన ధ్వజమెత్తారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు మాట్లాడుతూ... బీసీలు తరతరాలుగా అన్యాయానికి గురై అన్ని విధాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. జనాభా దామాష ప్రకారం ఎక్కడ కూడా బీసీలకు పదవులు కేటాయించడం లేదని, కొద్దిమంది మాత్రమే జనాభా ఉన్న అగ్రవర్ణాలు రాజ్యాన్ని ఏలుతున్నారని అన్నారు. ఇప్పటికైనా బీసీలు చైతన్యవంతమై తమ రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి, కోశాధికారి గొట్టిముక్కల చంద్రశేఖర్ చారి లు మాట్లాడుతూ... బహుజనులకు బీసీలకు న్యాయం జరగాలని ఆనాడు మారోజు వీరన్న ఉద్యమించి అమరుడయ్యారని, నిరంతరం తెలంగాణ రాష్ట్రం కోసమే ఆలోచనలు రచనలు చేసి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాసోజు శ్రీకాంతాచారి, ఇటీవల బీసీలకు అన్యాయం జరుగుతుందని తన ఆత్మ బలిదానముతోనైనా బీసీలకు న్యాయం జరగాలని సాయిశ్వరాచారి ఆత్మ బలిదానం చేసుకున్నారని గుర్తు చేశారు. త్యాగాలు మాకులాల వారు చేస్తే, భోగాలు అగ్రవర్ణాల వారు అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాయి ఈశ్వర చారి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామని వారు అన్నారు. సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటు,ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం,వారి పిల్లలకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు.ఆత్మ బలిదానాలు వద్దు ఐక్య ఉద్యమమే ముద్దు అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్, జూలూరి గౌరీ శంకర్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, దుర్గయ్య గౌడ్, లాలుకోట వెంకటాచారి, కుందారం గణేష్ చారి, మదన్మోహనా చారి, సొల్లేటి కృష్ణమాచారి,మండలూజు భీష్మాచారి,మారోజు జంగాచారి,రాగి పని సతీష్ చారి,వింజమూరు వెంకటాచారి,దాసోజు లలిత,చామకూర రాజు, కాలే జగన్నాథం, కెవి గౌడ్,దాసోజు లలిత, సాల్వా చారి, పోతులూరు, వంశరాజ్ రామచంద్ర, ఏకేం చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్. జి.చిన్నారెడ్డికి వినతి

- న్యాయం చేయాలని ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు వినతి.
- రామ రాజేష్ ఖన్నా.

హైదరాబాద్ జిల్లా, డిసెంబర్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం)లో ఒప్పంద ఉద్యోగులకు న్యాయం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన ప్రతినిధుల బృందం శుక్రవారం ప్రజాభవన్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్. జి. చిన్నారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల కొన్ని రోజుల క్రితం జీఓ 1195 ద్వారా కొన్ని క్యాడర్ల కాంట్రాక్ట్ నుంచి ఔట్సోర్సింగ్ లోకి మార్చారని, దీంతో తీవ్రంగా ఉద్యోగులకు నష్టం జరుగుతుందని డాక్టర్. జి.చిన్నారెడ్డికి వివరించారు. గత 20 సంవత్సరాలుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వం దృష్టికి వైద్య ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, కి చెన్నారెడ్డి నేరుగా ఫోన్లో ఉద్యోగులను కాంట్రాక్టులో ఉంచాలని ఔట్సోర్సింగ్ కి పంపించద్దని తెలియజేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 1195 జీ.ఓ.ను సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో డాక్టర్ చిన్నారెడ్డి గారు ప్రజాభవన్ నుంచి బయటికి వచ్చి నేరుగా ఉద్యోగ సమస్యల గురించి మాట్లాడుతూ... కాంట్రాక్ట్ నుండి ఔట్సోర్సింగ్ కు ఎవరు చేశారు ఎందుకు చేశారు నేను తెలుసుకుంటాను తెలుసుకొని మీకు న్యాయం చేసి మళ్లీ కాంట్రాక్టు విధానం లోకి మార్చుతానని మాట ఇవ్వడంతో ఉద్యోగులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు రావలసిన 3 నెలల వేతనాలకు ప్రభుత్వం రెండు నెలలు వేతనాలు అనగా సెప్టెంబర్ మరియు అక్టోబర్ బుధవారం లోపు ప్రభుత్వం విడుదల చేస్తుందని ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ ఇచ్చిన లేఖ ఇవ్వడం వల్ల చర్చలకు పిలిచి మాట్లాడి వేతనాల రిలీజ్ చేస్తామని నిరవధిక సమ్మెకు వెళ్లకూడదని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కు అధికరులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, బుచ్చయ్య, అంజి, జయమ్మ, అలివేలు, జెన్. బీ, నార్సింగ్ శీను, కమలమ్మ, భద్రయ్య, రాధమ్మ, కీర్తి, సుమారు 50 మంది అన్ని జిల్లాల నుంచి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండ్యాల గ్రామానికి సేవ చేస్తూనే ఉన్నా...

- మరిన్ని సేవలు చేయడానికి మీ ముందుకు వస్తున్నా.
- ఆదరించి పెండ్యాల సర్పంచ్ గా గెలిపించండి.
- కాంగ్రెస్ బలపర్చిన పెండ్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి జెతవరం జగన్ మోహన్ రెడ్డి.

మహేశ్వరం, డిసెంబర్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):






మహేశ్వరం మండల పెండ్యాల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జెతవరం జగన్ మోహన్ రెడ్డి నిజాయితీ నిబద్ధతతో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను పదవిలో ఉన్నా లేకున్నా 1996 నుంచి ఇప్పటి వరకు ప్రజలకు తోచినంత సహాయం చేయడానికి ముందున్నానని చెప్పారు. తాను చెప్పినవన్నీ నిజం కాకుంటే ఓటు వేయకండని ఓటర్లకు చెప్తున్నారు. 1996 నుంచి 2001 వరకు ఉప సర్పంచ్ గా తన తండ్రి సహాయంతో గెలిచామన్నారు. తన హయాంలో పెండ్యాల ఉన్నత పాఠశాల నుంచి కిలో మీటర్ పొడవున పైపు లైన్ వేశామని, అంజనేయ స్వామి ఆలయం నుంచి గ్రామం వరకు కంకర వేసి బీటీ రోడ్డు వేయగా ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉందన్నారు. 2007 లో మా నాన్న ఆశయం కోసం ప్రజల సహకారంతో హనుమాన్ దేవాలయం నిర్మాణం చేశామని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దూప దీప నైవేద్యం ఖర్చు తో బ్రాహ్మణునికి సొంతంగా జీత భత్యం ఇస్తున్నామని చెప్పారు. 2008 లో నంది పైపు యాజమాన్యం సహకారంతో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు తో పాటు తాను స్వయంగా 50 వేల రూపాయలు ఖర్చు చేశానని ఓటర్లకు వివరిస్తు గుర్తు చేశారు. ఇదే నీటి శుద్ధి కేంద్రం నిరుపయోగంగా 4 నెలల ఉంటే ప్రజల సహకారంతో బాగు చేయించి తన వంతుగా మరో 50 వేలు సహాయం చేశానని చెప్పారు. పెండ్యాల గ్రామంలో అయ్యప్ప భక్తుల కోరిక మేరకు సన్నిధానం కోసం 400 గజాల జాగా ఇచ్చి 50 వేలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు కంప్యూటర్ సామాగ్రికి లక్ష రూపాయలు, ఉపాధ్యాయునికి 8 నెలల జీతం అందించామన్నారు. గ్రామంలో భద్రత కోసం స్థానిక పోలీసుల సూచనల మేరకు కొత్త సీసీ కెమెరాలకు, పాత కెమరాల మరమ్మత్తు కోసం లక్షా 40 వేలు సహాయం చేయగా రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్వయంగా తనను సత్కరించారని గుర్తు చేశారు. గణేష్ మండపాల కోసం సహాయం చేశామని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో ఇండ్లు లేనివారికి ఇండ్లు కట్టిస్తామని, తన వద్దకు ఎవరైనా ఇంటి నిర్మాణం కోసం సహాయం కోసం వస్తే సహాయం చేయడానికి ముందుకు వస్తానన్నారు. కెఎల్ఆర్ సహకారంతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. గతంలో చేసిన విధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి సర్పంచ్ అభ్యర్థి జెతవరం జగన్ మోహన్ రెడ్డి తోడ్పడుతానన్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు, తన ప్యానెల్ లో ఉన్న వార్డు అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# కాంగ్రెస్ నేతల ఇలాఖాల్లో బిఆర్ఎస్ గెలుపు

- పలుచోట్ల స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులు

హైదరాబాద్, డిసెంబర్12(పద్మక్రాంతి ):





వేలం పాటల ఏకగ్రీవాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం గులాబీ పార్టీ పలుస్థానాల్లో సత్తా చూపింది. హోరాహోరీగా సాగిన తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. గులాబీ సైన్యం పోటీచేసిన ప్రతి పంచాయతీలో పోటీ నువ్వా-నేనా అన్నట్టు సాగింది. సంఖ్యాపరంగా కాంగ్రెస్ పార్టీకి పంచాయితీల సంఖ్య కొద్దిగా మెరుగ్గా ఉన్నట్టు కనిపించినా.. ఆ పార్టీకి గ్రామాల్లో 56శాతం వ్యతిరేక ఓట్లు పడ్డట్టు ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తున్నది. సూర్యాపేట జిల్లా లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించారు. మేజర్ గ్రామ పంచాయతీకి బీఆర్ఎస్ బలపరిచిన 95 ఏండ్ల రామచంద్రారెడ్డి తిరుగులేని ఆధిక్యం కనబరిచారు. భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నేత మడకం జోగయ్య 84 ఓట్ల తేడాతో గెలిచారు. మంత్రి సీతక్క సొంత జిల్లా ములుగు మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరునాగారంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకులమర్రి శ్రీలత 3,230 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 60 శాతంకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. జడ్చర్ల, భద్రాచలం, షాద్‌నగర్, మహబూబాబాద్, ఇంకా అనేక నియోజవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకోలేకపోయా-రు.

తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 396 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 3,834 గ్రామ పంచాయతీలకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ ఏకగ్రీవం చేసుకున్న మేజర్ పంచాయతీలను వేలం పాటల ద్వారానే కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది. గులాబీ పార్టీ 1,345 చోట్ల విజయం సాధించినట్టు వార్తలు అందాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు కేవలం 10ఓట్ల లోపు తేడాతో 50కి పైగా గ్రామాల్లో ఓటమి చవిచూసినట్టు తెలిసింది. 20 ఓట్ల తేడాతో ఓడిన గ్రామాలు 150కిపైగానే ఉన్నట్టు తెలుస్తున్నది. వచ్చే సాధారణ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్న బీజేపీ కేవలం 186 గ్రామ పంచాయతీలకే పరిమితమైంది. ఏ రాజకీయ పార్టీ మద్దతు లేకుండానే పోటీ చేసిన అభ్యర్థులు 524 పంచాయతీల్లో విజయం సాధించారు.

## భార్యాభర్తల మధ్య గొడవలు

- మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

పటాన్‌చెరు,డిసెంబర్12(పద్మక్రాంతి ):

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపండం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్థలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## గోవిందరావు పేట సర్పంచ్‌గా శ్రీలత ఎన్నిక

- ఫలించని మంత్రి సీతక్క ప్రచారం

ములుగు,డిసెంబర్12(పద్మక్రాంతి ):

ములుగు జిల్లా మేజర్ గ్రామపంచాయితీ గోవిందరావు పేట సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపర్చిన శ్రీలత ఎన్నికయ్యారు. గురువారం ఓట్ల లెక్కింపులో ఆమె విజేతగా నిలిచారు. సీతక్క ఐదు సార్లు ప్రచారం నిర్వహించినా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి అపజయమే ఎదురైంది. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాకులమర్రి శ్రీలత భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఏటూరు నాగారం సర్పంచ్‌గా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు సతీమణి శ్రీలత పోటీచేశారు. ఆమె 3230 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మొత్తం 8,333 ఓట్లు పోలవ్వగా బీఆర్ఎస్‌కు 5,520, కాంగ్రెస్ అభ్యర్థికి 2,330, బీజేపీ అభ్యర్థికి 64 ఓట్లు వచ్చాయి. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటింది. ములుగు జిల్లాలో అతిపెద్ద గ్రామ పంచాయతీ అయిన ఏటూరు నాగారం సర్పంచ్ స్థానాన్ని మంత్రి సీతక్క సవాల్‌గా స్వీకరించినప్పటికీ ఓటమి తప్పలేదు.

## హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

- సీఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):



నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన అఖిలేశ్.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.



ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నా యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ తెలిపారు.

## గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ అత్యాచారం

- ఫిర్యాదుతో పోలీసులు అరెస్ట్

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

హైదరాబాద్ నగరంలోని జేఎన్టీయూలో దారుణం చోటు చేసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మరీ బాధితురాలిని ప్రొఫెసర్ వంచించాడు. ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. భయపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చివరకు బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు కీచక ప్రొఫెసర్. వర్క్ ఉ ఒదంటూ బాధితురాలిని అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకున్నాడు ప్రొఫెసర్. దీంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాధితురాలు ఒంటరిగా ఉ ఒటోంది. అంతేకాకుండా ఆమె ఒంటరితనాన్ని అవకాశంగా మలుచుకుని శారీరకంగా, మానసికంగా ప్రొఫెసర్ మరింతగా వేధింపులకు గురిచేశాడు. తన ఛాంబర్‌లో కూడా బాధితురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. రోజు రోజుకు ప్రొఫెసర్ వేధింపులు అధికమవడంతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ప్రొఫెసర్ వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించింది. దీంతో నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రముఖ విశ్వ విద్యాలయంలో జరిగిన ఈ ఘటనపై విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డేకు భారీ స్పందన

- వేలసంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు
- ఆసక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశం పై సదస్సు

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):












ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ దే కు మూడవ రోజు శుక్రవారం నాడు వేలాది మందితో కిటకిటలాడింది. 'రియల్ లైఫ్‌లో రిజిలియె-న్స్' అనే అంశంపై ప్రారంభమైన సెషన్‌కు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో, వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ యొక్క ప్రాముఖ్యత,వ్యక్తిగత, వృత్తి పరంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, ఎఐ, ఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్-మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో జి. సత్యనారాయణ, మాజీ చైర్మన్, మాజీ ఐఏఎస్, జితేంద్ర పుచ్ఛ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్ డిజిటల్, శ్రీనివాస్ అత్రేయ, అవికా, కిషోర్ ఉప్పలపాటి,తదితరులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన పాల్గొనడం. వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు, ప్యానెల్‌తో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ రోజు కార్యక్రమానికి దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేళా మంది విద్యార్థులు,1000 ప్రజలు పాల్గొన్నారు. కారణంగా, ఈ ప్యానెల్ చర్చ మొత్తం సమ్మిట్‌లో అత్యుత్తమమైన, అత్యంత ఇంటరాక్టివ్ మరియు విద్యార్థులకు ఎంతో

## ట్యూషన్ టీచర్ దాష్టీకం

- విద్యార్థికి అట్లకాడతో వాతలు

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

ఓ చిన్నారిపై ట్యూషన్ టీచర్ దాష్టీకానికి పాల్పడింది. సరిగా చదవడం లేదన్న కారణంగా అట్లకాడతో వాతలు పెట్టడంతో చిన్నారికి గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్‌పేటలోని ఓయూ కాలనీకి చెందిన ఏడేళ్ల బాలుడు ఒకటో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు గురువారం సాయంత్రం స్థానికంగా ఉన్న మానస అనే టీచర్ వద్దకు ట్యూషన్‌కు పంపించారు. అక్కడ సరిగా చదవడం లేదనే కారణంతో టీచర్ మానస ఆ బాలుడి చేతులు, కాళ్ళు, ముఖంపై అట్లకాడతో వాతలు పెట్టింది. చిన్నారి శరీరంపై 8 చోట్ల కాలిన గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడిని వైద్య పరీక్షల కోసం గోల్కొండ ఏరియా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. గాయాల వల్ల బాలుడు నడవలేకపోతున్నాడు. తమ కుమారుడిపై దాష్టీకానికి పాల్పడిన మానసపై కఠిన చర్యలు తీసుకోవాలని అతడి తల్లిదండ్రులు కోరారు.

## దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్

- అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ
- మద్యం బాటిళ్లు, హుక్కాలు స్వాధీనం





హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):

దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్ తగిలింది. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ ద పెండెంట్ ఫామ్‌హౌస్‌లో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరైనట్లు సమాచారం. ఈ క్రమంలో బర్త్ డే పార్టీని రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు నిలిపివేశారు. జన్మదిన వేడుక జరుపుకోవడానికి పోలీసుల నుంచి దువ్వాడ మాధురి శ్రీనివాస్ ఎలాంటి పర్మిషన్ తీసుకోకపోవడంతోనే భగ్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పార్టీలో అక్రమ మద్యాన్ని కూడా పోలీసులు పట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బర్త్ డే పార్టీలో 10 స్కాచ్ బాటిళ్లు, ఐదు హుక్క బాటిళ్లను ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దువ్వాడ మాధురి శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

## 75లోకి అడుగిడిన తలైవా రజనీకాంత్

- ప్రధాని మోడీ ప్రత్యేక అభినందనలు

చెన్నై,డిసెంబర్12(పద్మక్రాంతి ):



సూపర్ స్టార్ రజనీకాంత్ శుక్రవారం 75వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తలైవాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం రజనీకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. '75వ పుట్టినరోజు సందర్భంగా తిరు రజనీకాంత్‌జీకి శుభాకాంక్షలు. ఆయన నటన ఎన్నోతరాలుగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. తన స్టైల్‌తో ఎన్నో ప్రశంసలు పొందారు. విభిన్న పాత్రలు చేస్తూ సినిమా ఇండస్ట్రీలో శాశ్వత స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 75వ పుట్టినరోజు చేసుకుంటోన్న సంవత్సరంలోనే ఆయన ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు పూర్తికావడం విశేషం. ఆయన ఇలానే మంచి ఆరోగ్యంగా ఉంటూ ప్రేక్షకులను అలరించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## ఈశ్వరాచారి కుటుంబానికి 5లక్షలచెక్కు అందచేత

హైదరాబాద్,డిసెంబర్12(పద్మక్రాంతి ):



బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉ ఒదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తాత్కాలికంగా అవరోధాలు ఎదురైనా దీనిని అధిగమిసా-మన్న విశ్వాసం ఉందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి తీరుతాం.. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. జగద్గిరిగుట్టలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి తదితరులు పరామర్శించారు. ఈశ్వర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక




# వారణాసి తరవాత మహేశ్‌తో వంగా డైరెక్షన్?

సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మహేష్ బాబు, తొలి సినిమాతోనే తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో ఉన్న అగ్రశ్రేణి స్టార్స్‌లో ఒకరిగా తన స్థానం పటిష్టం చేసుకున్నాడు మహేష్. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి'తో ప్రపంచవ్యాప్తంగా తన సత్తా చూపించేందుకు సన్నద్ధమవుతున్నారు.. 'వారణాసి'తో వచ్చే ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి తన తదుపరి కెరీర్ ఎ÷-లాన్‌ను మహేష్ అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నాడు. బాలీవుడ్ నుంచి పలువురు టాప్ డైరెక్టర్లు మహేష్ కోసం కథలు సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఎవరి కథనూ వినట్లేదని తెలిసింది. ఇదిలా ఉండగా, ఒకప్పుడు సందీప్ రెడ్డి వంగా ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తుందని అనుకున్నా కూడా ఆ సినిమా అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రభాస్‌తో స్పిరిట్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సందీప్ రెడ్డి వంగా, మహేష్ కోసం గతంలో చెప్పిన కథను మళ్లీ తీసుకొచ్చినట్లు సమాచారం. మహేష్ ,ఆయన భార్య నమ్రత కలిసి ఆ కథను పూర్తిగా చర్చించి, మహేష్ ఇమేజ్‌కి ఇది బాగా సరిపోతుందని భావించినట్టు తెలుస్తోంది. దీంతో సందీప్‌ను పిలిపించి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా కొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.






# 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ

తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.




# అఖండ-2లో బాలయ్య శివతాండవం

బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశ-మైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిసా-యి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

# దురధర్ సినిమా అద్భుతంగా ఉంది

## సినిమా చూసి ప్రశంసలు కురిపించిన అల్లు అర్జున్



బాలీవుడ్‌లో కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న 'ధురంధర్' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు అగ్ర కథానాయకుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . తాజాగా ఈ సినిమాను వీక్షించిన బన్నీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఇప్పుడే 'ధురంధర్' సినిమా చూశాను. అత్యుత్తమ నటన, అద్భుతమైన సాంకేతిక అంశాలు, అద్భుతమైన సౌండ్‌ట్రాక్‌లతో కూడిన అద్భుతమైన చిత్రం ఇది. నా సోదరుడు రణ్‌వీర్ సింగ్ తన నటనతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. సినిమా మొత్తానికే హైలైట్‌గా నిలిచాడు. అలాగే అక్షయ్ ఖన్నా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ తమ తమ పాత్రల్లో జీవించారు అని చెప్పవచ్చు. అలాగే హీరోయిన్ సారా అర్జున్ నటన కూడా ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాను నిర్మించిన సాంకేతిక నిపుణులు, నటీనటులు, సిబ్బంది, జ్యోతి దేశ్‌పాండే, జియో స్టూడియోస్‌కు నా అభినందనలు. అలాగే అన్నిటికంటే ముఖ్యంగా? ఈ చిత్రానికి కెప్టెన్, అద్భుతమైన ఫిల్మ్ మేకర్ ఆదిత్య ధర్. మీరు పూర్తి పట్టుదలతో ఒక గొప్ప దర్శకుడిగా ఈ సినిమాను విజయవంతంగా రూపొందించారు. నాకు సినిమా చాలా నచ్చింది! అందరూ తప్పకుండా ఈ సినిమా చూడండి అని అల్లు అర్జున్ రాసుకోచ్చాడు.




# అఖండ-2కు హైకోర్టులో ఊరట



'అఖండ 2' నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఊరట దక్కింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. సింగిల్ బెంచ్ ఉత్త-ర్వులపై ఈ నెల 14 వరకూ డివిజన్ బెంచ్ స్టే ఇస్తూ.. తదుపరి విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అఖండ2: తాండవం'. తెలంగాణలో ఈ మూవీ టికెట్ ధరల పెంపు, ముందస్తు ప్రీమియర్‌లపై గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీన్ని విచారించిన కోర్టు ప్రీమియర్ రద్దుతో పాటు, టికెట్ ధరలను పెంచకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ డివిజన్‌కు అప్పీల్ చేసుకుంది.




# అఖండ విడుదలతో థియేటర్ల వద్ద సందడి

బాలకృష్ణ సినిమా వచ్చిందంటే థియేటర్‌లలో పండగ వాతావరణం నెలకొంటుంది. ఆయన హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ2: తాండవం' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చి అలరిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ'కు సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమాలో బాలకృష్ణ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. థియేటర్‌ల వద్ద అభిమానులు సందడి చేస్తున్నారు. ప్రస్తుతం ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో సోషల్ మీడియాలో 'అఖండ 2' హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. మరోవైపు ఈ సినిమా చివర్లో 'అఖండ 3' కూడా ఉన్నట్లు చిత్రబృందం హింట్ ఇచ్చింది. 'జై అఖండ' పేరుతో మూడో భాగం రానున్నట్లు టైటిల్స్ వేయడంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.